RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 02 బుధవారం సంపుటి : 28 సంచిక : 235


2లో

బండారు శ్రీను తల్లి మృతి ... నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్...
# అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గూడూరి ఎరిక్షన్ బాబు




అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 1): అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండలం లోని గుండంచర్ల గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఎంపీడీవో రాజు కుమార్ తో కలిసి ఎన్ టీ ఆర్ భరోసా ఫించన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఫించన్ దారులకు ఇంటింటికి వెళ్లి 2లో


## తీవ్ర గాయాలైన ఆగని ఫించన్ పంపిణీ



- ఫించన్ పంపిణి తర్వాత ఆపరేషన్ చేయించుకున్న పంచాయితీ కార్యదర్శి

అగ్ని న్యూస్, తర్లుపాడు (అక్టోబర్ 1): మార్కాపురం మండలం నాయుడుపల్లి లో పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తున్న షేక్ ఖాసీం సోమవారం రాత్రి తర్లుపాడు ఎంపిడివో ఎస్. నరసింహులు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన కు శుభాకాంక్షలు తెలిపీ ఆయన స్వగ్రామము తర్లుపాడు కు తిరుగు ప్రయాణమయ్యారు. అయితే పట్టణము లోని స్థానిక అల్లూరి పోలేరమ్మ గుడి సమీపము లో ఒక్కసారిగా అడవి పంది రావడం తో 2లో

## పార్టీ క్యాడర్ ని కాపాడుకోవడానికి చంద్రబాబు రోడ్ మ్యాప్



(అగ్ని ప్రతినిధి, అమరావతి) రాష్ట్రంలో పలు నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలపై తీవ్ర అసంతృప్తితో పార్టీ క్యాడర్ రగిలిపోతున్నదని టీడీపీ అధిష్టానం గుర్తించింది. అలాంటి నియోజకవర్గాలలో జరుగుతున్న పరిణామాల పై దృష్టి సారించిన టీడీపీ హై కమాండ్ చర్యలకు సిద్దమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో మండలాల వారీగా పార్టి కోసం కష్టపడిన నాయకులను గుర్తించి త్రీమెన్ కమిటీలు వేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు వినికిడి.పార్టి కోసం ఎవరు కష్టపడ్డారు,పార్టి కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరు ఆర్ధికంగా అండగా నిలిచారు, ఏ నాయకుడు ఎంతమేర పార్టి కోసం పనిచేశారు అనేది పూర్తి సైంటిఫిక్ డేటా అధినేత తన వద్ద ఉంచుకోని అంతర్గతంగా సమీక్షిస్తున్నారని పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు చెపుతున్న మాట. దీంతో సమస్యలు ఉన్న నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలకు ఝలక్ తప్పదని విశ్లేషకులు బావిస్తున్నారు. ఏ నాయకుడిని,కార్యకర్తని పార్టికి దూరం కానివ్వడానికి వీలు లేదు అని, ఏ స్థాయి నాయకుడికి అయినా నష్టం జరగడానికి వీలు లేని విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు టిడిపి హైకమాండ్ ముఖ్యమైన నేతలతో అన్నట్లు సమాచారం. 2014-2019 మద్య తరహాలో శాసనసభ్యుల మీద పార్టిని వదిలేసి నష్టపోయిన పరిస్థితి కనపడింది. మరలా అదేవిధంగా వ్యవహరిస్తే కొన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు చేసే అరాచకాలు, అక్రమ సంపాదన, క్యాడర్ ని నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలతో రాబోయే ఎన్నికలలో పార్టి తీవ్రంగా నష్టపోతుంది అని అధిష్టానం బావిస్తుంది. ముఖ్యంగా పార్టి సెంట్రల్ ఆఫీసుకి కనుక ఎమ్మెల్యే వలన ఇబ్బంది పడుతున్నాం అని గాని, ఏదైనా సమస్య ఎమ్మెల్యే పరిధిలో ఉన్నప్పటికి కూడా పరిష్కరించ లేకపోవడం , కొన్ని చోట్ల కార్యకర్తలు ఆగ్రహాలతో కట్టలు తెంచుకోని రోడ్లపైకి రావడం, మీడియా ముందు వారి ఆవేదన వెలిబుచ్చడం 2లో

## నేడు మాంసం,మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- సీఐ సురేష్




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 1): గిద్దలూరు సర్కిల్ పరిధిలోని పరిసర ప్రాంతాలలో అక్టోబర్ 2న మాంసం, అక్రమ మద్యం విక్రయాలుజరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్ మంగళవారం ప్రజలను హెచ్చరించారు. గాంధీ జయంతిని 2లో

## బండారు శ్రీను తల్లి మృతి ... నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 1): పట్టణంలోని 30 వ వార్డ్ కౌన్సిలర్ బండారు శ్రీను తల్లి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజి ఎమ్మెల్యే,వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీను కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. అన్నా తో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్... అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ఫించన్ అందించారు.నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే మరిన్ని పించన్లు మంజూరు చేయిస్తున్నట్లు అలాగే అనర్హులైన వారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుండంచర్ల గ్రామంలోని వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఎరిక్షన్ బాబు , అధికారులు ఫించన్ పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసులరెడ్డి, మాజీ మండల అధ్యక్షుల గొట్టం శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ  నాగేశ్వరావు, సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి,  లింగాల అబ్రహం, టీడీపీ కూటమి నాయకులు, అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తీవ్ర గాయాలైన ఆగని ఫించన్ పంపిణీ

మొదటి పేజి తరువాయి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. దీనితో ఆయనప్రక్క టెముకలు,కుడి భుజం వద్ద ఎముక విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు.అయితే మంగళవారం నాడు ఫించన్ పంపిణీ లో ఎటువంటి అంతరాయము ఏర్పడకూడదని ఫించన్ పంపిణి చేసి మార్కాపురం పట్టణము లోని స్థానిక సిమ్స్ హాస్పిటల్ నందు సాయంత్రం ఆపరేషన్ చేయించుకున్నారు.తీవ్ర గాయాలైన కానీ విధినిర్వహణలో ఏ మాత్రంనిర్లక్ష్యం చూపకుండా పెన్షన్ పంపిణీ చేసిన ఖాసీం ను పలువురు ప్రశంశిస్తున్నారు.

## పార్టీ క్యాడర్ ని కాపాడుకోవడానికి చంద్రబాబు రోడ్ మ్యాప్

మొదటి పేజి తరువాయి

వంటి వాటి గురించి సదరు ఎమ్మెల్యే లపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీరు మీ నియోజకవర్గాలలో సమన్వయం చేసుకోలేకపోవడం వలనే కదా వారు సెంట్రల్ ఆఫీసు వరకు వచ్చి వేడుకుంటున్నారు, దీని పై సదరు ఎమ్మెల్యే లను ఉద్దేశించి “ఇంత అసమర్ధంగా ఉన్నారా, ఒంటెద్దు పోకడ మంచిది కాదు అని ఆ ఎమ్మెల్యేలపై  అధినేత ఆగ్రహిస్తున్నారని పార్టీ వర్గాలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. రాజకీయాలలో భేదాభిప్రాయాలు ఉండటం సహజం, వాటిని చర్చించుకోని సమన్వయం చేసుకోవాలి, అంతే కానీ క్యాడర్ ను  గాలికి వదిలేస్తా అంటే పార్టీ హైకమాండ్ చూస్తూ ఊరుకోదు అని కొందరు సీనియర్ నేతలకు బాబు చురకలు అందించాడని విశ్వసనీయ వర్గాల భోగట్టా.

## నేడు మాంసం,మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి

పురస్కరించుకొని గిద్దలూరు సర్కిల్ పరిధిలో మాంసం, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని  సిఐ కే సురేష్ తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 1): పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఉదయం 6  గంటలకే సచివాలయ సిబ్బందితో కలిసి పట్టణ టీడీపీ నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి పింఛన్ దారునికి చంద్రన్న ప్రభుత్వంలో ఒకటో తేదీన పింఛన్ అందించడం జరుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు.  ఎరిక్షన్ బాబు సారథ్యంలో సంక్షేమంతో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నాయకులు తెలిపారు. ఒక్కరోజులోనే 100 శాతం ఫించన్ల పంపిణీ కూటమి లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), టీడీపీ సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, గోళ్ళ సుబ్బారావు, ఆడుసుమల్లి రామచంద్రయ్య, 3వ వార్డు మెంబర్ చేదూరి కిషోర్, షేక్ నూరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానాన్ని సక్రమంగా అమలు చేయాలి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 1): ఉచిత ఇసుక విధానాన్ని  సక్రమంగా అమలు పరచాలని యర్రగొండపాలెం భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే పీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం యర్రగొండపాలెం తహాశీల్దార్ కార్యాలయం ముందు ఉచితంగా సరఫరా చేయాలని ధర్నా చేశారు. గత ప్రభుత్వములో ఇసుక కొరత వలన నిర్మాణ వ్యవస్థ నిలిచిపోయిందన్నారు. పర్యవసానంగా మాకు పనులు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక ఉచితంగా ఇస్తామన్నారనీ, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులందరూ సంతోషించారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో టన్నుకు సుమారుగా రూ.2 వేలు పడుతుందని అన్నారు. కాబట్టి ఇసుక సరఫరాను సులభతరం చేయాలని ఆయన కోరారు. స్టాకు పాయింట్లు లేకుండా నేరుగా రీచ్ లోనే లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాహనము కాకుండా సొంత వాహనాలకు సరఫరా చేసే విధానం కావాలన్నారు. వాహనానికి ఎంత కెపాసిటీ ఉంటే అంత నింపాలన్నారు. మా వాహనము ఇచ్చిన వెంటనే అలసత్వం లేకుండా లోడింగ్ చేయాలన్నారు. 10 టైర్ల లారీకి 20 టన్నులు, 12 టైర్ల లారీకి 25 టన్నులు, 14 టైర్ల లారీకి 30 టన్నులు లోడింగ్ జరిగే వెసులుబాటు కల్పించాలన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, భవనిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, సెక్రటరీ అన్వర్ భాష, ట్రెజరీ జానీ భాష, ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

## వృద్ధులు భారం కాదు... మన పురోగతికి ఆధారం




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 1): వృద్ధులు కారు మనకు భారం  వారి అనుభవాలే మన పురోగతికి ఆధారమని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంగా జరుపుకోవడం అందరికీ విదితమే. ఈ సందర్భాన్ని పురస్కరించమని గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు గిద్దలూరు ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల సాధక బాధకలను వాటి నివారణోపాయాలను గురించి వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు ఆరోగ్యపరంగా కీళ్ల నొప్పులు, కంటి చూపు మందగించడం, ఒళ్ళు నొప్పులు బిపి షుగర్ లాంటి దీర్ఘకాలిక జబ్బులు ఉంటాయని వాటన్నిటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, మందులు ఇవ్వడం జరగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించిన గిద్దలూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గంజి వీరయ్య, నరసింహులు, రామకృష్ణ, శివకృష్ణ కృష్ణయ్య ,మూర్తయ్య, రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తమ సేవా సంస్థ తరఫున గిద్దలూరు పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎవరైనా మరణిస్తే వారిని స్మశానంకు తీసుకు వెళ్ళడానికి శాంతిరథం  ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాక అవసరమైన వారికి ఫ్రీజర్ బాక్స్ ఎలాంటి రుసుము లేకుండా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆసుపత్రిలోని త్రాగునీరు వసతి, స్కూల్లో సేవా కార్యక్రమాలు వంటివి ఎన్నో కార్యక్రమాలు తమ సేవా సంస్థ తరఫున చేపట్టడం జరిగిందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా తమ సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నట్టు వారు తెలిపారు. వృద్ధులు ఎవరైనా ఏమైనా సమస్య ఉంటే తమకు తెలిపితే తమకు అనుకూలమైన సేవను చేయగలమని తెలిపారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ సభ్యులను ఆసుపత్రి వైద్యులు దుశ్శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 1): పట్టణంలో 33వ వార్డు లో మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇంటి ఇంటికి తిరిగి అవ్వ తాతలకి ఎన్టీఆర్ భరోసాపెన్షన్ ఒకటవ తారీకు ఉదయమే పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం  వార్డులో ఉన్న అవ్వ తాతలకు దివ్యాంఙులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రతి ఒక్క అవ్వ తాత రుణపడి ఉంటారని అవ్వతాతలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి వెంకటేశ్వర్లు,  సచివాలయ సిబ్బంది, వార్డులో టిడిపి నాయకులు  పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ మన గృహం వంటిదే - సీఐ ప్రభాకర్




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్1): పోలీస్ స్టేషన్ కు నిత్యం వారి సమస్యలు పరిష్కారానికి పలువురు వస్తుంటారని మన గృహం వలె దేవాలయం వలె పోలీస్ స్టేషన్ చూసుకోవాలని సీఐ ప్రభాకర్ రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన స్టేషన్ ఆవరణ పిచ్చి మొక్కలతో ఉండడంతో ఆయన తన సొంత నిధులతో స్టేషన్ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సైతం బాధితులను తమ సొంత మనుషులు వలే భావించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ కు హాజరయ్యే బాధితులు చివరి ప్రయత్నం గా తమ వ్యక్తిగత సమస్యలు పరిష్కరించు కొనడానికి స్టేషన్కు హాజరవుతారని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన సిబ్బందికి తెలిపారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో ట్రాఫిక్ ను పునరుద్ధరించాలని ఆయన కోరారు. చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు అంతరాయం కలుగుకుండా  ఆర్ అండ్ బి స్థలం మార్జిన్ వదిలి వ్యాపారాలు నిర్వహించు కోవాలన్నారు. తమ సిబ్బంది సైతం ఫ్రెండ్లీ పోలీస్ గా బాధ్యతలు నిర్వహించాలని తమకు సైతం సహకరించాలని ఆయన అన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడిన  పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. డివిజన్ పరిధిలో సమస్యలకు తావు లేకుండా శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై చౌడయ్యతో పాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు.

## రైతులు సమస్య లు తీర్చడానికే పొలం పిలుస్తోంది






అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 1):  మండలంలోని తుమ్మల చెరువు, సీతా నాగులవరం గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు వరి,మిరప, బొప్పాయి పంటలను పరిశీలించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వేయాలని, అలా కాక ఎక్కువుగా వేయడం వలన భూములు నిస్సారమవుతాయని, తిరిగి సారవంతం అగుటకు భూసార పరీక్షలు ఆధారంగా సేంద్రీయ వ్యవసాయం పెంచుట, రసాయనక ఎరువులు తగ్గించుట ద్వారా మాత్రమే సాధ్యం కాగలరని తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి డి రమేష్ మాట్లాడుతూ మిరప నందు ఆకు పై నివారణకు ఇమీడా క్లోఫ్రైడ్ 2 యం ఎల్ తో వేప నూనె 10000 పీపీఎం 2 యం ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవలెను. బొప్పాయి నందు ఎరువులు యాజమాన్యంలో భాగంగా  నీటిలో కరిగే ఎరువులను డ్రిప్ ద్వారా అందించడం వలన పెట్టుబడి ఖర్చును తగ్గించవచ్చునని తెలియజేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ జె.సౌజన్య  మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ కింద గడ్డిజొన్న విత్తనాలు పంపిణీ చేయడం జరిగినదని అలాగే వర్షాకాలంలో పశువులలో వచ్చేటటువంటి గాలి కుంటు, గొంతు వాపు వ్యాధులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి నందన, , తుమ్మల చెరువు సర్పంచ్ ఎస్ కే షాజహాన్ , సెరికల్చర్, మార్కెటింగ్ అధికారులు, విఎఎ లు భూపాల్, పూర్ణ శంకర్ మరియు రైతులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే   only soft copy

## రైతు సంక్షేమం కోసమే పొలం పిలుస్తోంది



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 1): మండలం లోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వెంకటాద్రిపాలెం సర్పంచ్, ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రావాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప పొలాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించారి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంట పువ్వు, కాయ దశలో ఉందని ,ఈ సమయంలో గులాబీరంగు ఆశించే అవకాశం ఉందని,ఈ పురుగు పువ్వు లో నుండి కాయ లోపలికి ఆశిస్తుందని తెలిపారు.ముందుగా పురుగు ఉధృతి తెలుసుకోవటానికి ఎకరానికి 5చొప్పున లింగకర్శక బట్టలు పెట్టాలని, పురుగు ఎక్కువగా ఉన్నట్లయితే ఇమామ్యాక్టిన్ బెంజోయేట్ 80 గ్రా/ ఎకరానికి లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60మీ. లి /ఎకరానికి పిచికారి చేయాలని తెలిపారు .అదే విధంగా ఉద్యాన అధికారి పి. ఆది రెడ్డి మాట్లాడుతూ పండ్ల తోటల దగ్గర ఎవరన్నా ఫాం పాండ్ తీసుకోవాలనుకునే వారు ముందుగా వి ఏ ఏ లేదా ఉద్యాన కార్యాలయం నందు అప్లికేషన్ ఇవ్వవలసిందిగా తెలిపారు. అలాగే మిరప, బొప్పాయి లో తీసుకోవలసిన సమగ్ర ఎరువులు యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి తెలియజేశారు. వెంకటాద్రిపాలెం సర్పంచ్ బి శ్రీశైల పతి నాయుడు మాట్లాడుతూ ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రైతు సోదరులు ఉపయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె . వి.శేషారెడ్డి ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి, ఏఈఓ యల్ .మాల్యాద్రిరెడ్డి, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## రామచంద్ర కోటలో పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 1): దోర్నాల మండలం లోని కటాకనిపల్లి, రామ చంద్రకోట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో సాగ□ చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి రైతులతో వేప గింజల కాషాయం తయారు చేపించడం జరిగింది. అలాగే మిరప పంటలో తామర పురుగ□ నివారణకు వేప గింజల కాషాయం పిచికారీ చేయాలనీ, పసుపు పచ్చని జిగ□రు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట గ్రామ సర్పంచ్ దర్శనం. యోహాను, గ్రామ కన్వీనర్ మునగ□ంటి. సుబ్బారాయుడు, ఏపీసీన్స్ కటాకనిపల్లి, రామచంద్ర కోట యూనిట్ పరిధిలో ని సిబ్బంది, గ్రామ ఉద్యన సహాయకులు డి. శ్వేతా, పశు సంవర్ధక శాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు కు ఘనంగా వీడ్కోలు











అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 1): తర్లుపాడులో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన అచ్యుతరావు సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దొనకొండ మండలానికి వెళ్తున్న సందర్భంగా గ్రామ సచివాలయంలో సర్పంచ్ పల్లె పోగు వరాలు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుకు పూల మాలలు, శాలువలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా గత 5 సంవత్సరాలుగా అచ్యుతరావు విధులు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.అలాంటి వ్యక్తి ఇటీవల బదిలీపై వెళ్లడం ఒకపక్క బాధాకరం మరోపక్క వృత్తి పట్ల బదిలీపై వెళ్లడం సంతోషకరంగా ఉన్నదని అన్నారు.గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం ప్రకటించారని గ్రామ పంచాయతీ సిబ్బంది అతనికి శుభాకాంక్షలు తెలిపి,శాలువాలతో ఘనంగా సత్కరించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ నా బాల్యంలో విద్యాభ్యాసం ఇక్కడే పూర్తి చేశానని,ఈ గ్రామానికి పంచాయతీ కార్యదర్శులు రావడం అదృష్టంగా భావించానని, నన్ను ఈ గ్రామ ప్రజలు సొంత వ్యక్తిలా చూసుకొని నాకు సహకరించినందుకు పాలకవర్గానికి సిబ్బందికి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, సూరెడ్డి సుబ్బారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు కాలంగి శ్రీనివాసు లు, గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్దకాశయ్య,ఈర్ల వెంకటయ్య,కొలగట్ల గంగాధర్ రెడ్డి,జాన్ బనియన్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, లూథరన్ పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మద్యం, మాంసం విక్రయాలు బంద్ - ఎస్సై నరసింహారావు




అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 1): మండల పరిసర ప్రాంతాలలో అక్టోబర్ 2న మాంస విక్రయాలు, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని కంభం ఎస్సై నరసింహారావు మండల ప్రజలను హెచ్చరించారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలో మాంసం విక్రయాలు అక్రమంగా మద్యం అమ్మకాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు.ఎవరన్నా మాంసం విక్రయించినా లేదా అక్రమంగా మద్యం అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ నరసింహారావు అన్నారు.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఉయ్యాలవాడ గ్రామంలో పొలం పిలుస్తుంది



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 1): మండలం లోని ఉయ్యాలవాడ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యాన, కూరగాయల పంటల విస్తీర్ణం పెంచడం, ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యే పథకాలు, బిందు, తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యత  సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి మొదలైనపంటలను క్షేత్ర పరిశీలన చేసి కందిలో వచ్చే వెర్రి తెగులు వాటి నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి,పట్టు పరిశ్రమ శాఖా అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ పట్టు పరిశ్రమ సహాయకురాలు సురేఖ,బహుళ విస్తరణ అధికారి కాసిం, వెటర్నరీ అసిస్టెంట్ జ్యోత్స దేవి, గ్రామ  రైతులు పాల్గొన్నారు.



## వేకువ జామునే పెన్షన్ల పంపిణీచేసిన టీడీపీ నాయకులు

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 1): తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు 11 వ వార్డులో వేకువ జామున పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చేసిన, చేయబోవు అభివృద్ధి గురించి వార్డ్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 11 వ వార్డ్ కౌన్సిలర్ లోక్కు రమేష్ , ఎలిశెట్టి వెంకటప్ప , కొప్పు కార్తిక్ , పూల చంద్రా, సచివాలయం సిబ్బంది తో కలిసి పంపిణీ చేశారు.

## ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తల్లిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, పొదిలి (అక్టోబర్ 1): పొదిలి టౌన్ ఉడుముల హాస్పటల్ నందు అనారోగ్యంతో బాధపడుతున్న మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి తల్లిని, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు పరామర్శించి,ఆరోగ్యంగురించి డాక్టర్ లతో మాట్లాడారు. అనంతరం వాకా వెంకటరెడ్డి తో కొద్ది సేపు మాట్లాడారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
2 బుధవారం , అక్టోబర్ 2024

## ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవం




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 1): ప్రజా సంకల్ప వేదిక జిల్లా అధ్యక్షులు ఓబిలి బోయిన వెంకటయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు అడపాల నాగమణి, జిల్లా మాజీ సైనికులు విభాగం అధ్యక్షులు బట్టబోతుల ఓబులేసు అధ్యక్ష్యతన గిద్దలూరు ప్రజా సంకల్ప వేదిక కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తున్న వృద్దులకు ఆత్మీయ సన్మానం చేసి, సమాజానికి మార్గ దర్శకులుగా నిలుస్తున్న వృద్ధుల పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని, వారి అనుభవ పూర్వకమైన సలహాలు భావి తరాల వారికి ఎంతో అమూల్యమైనవని పలువురు వక్తలు తెలిపారు. 139 బీసీ కులాల జె.ఎ.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఇటీవల నియామకం కాబడిన ప్రజా సంకల్ప వేదిక గౌరవ సలహాదారులు జంగాల బాలయ్య యాదవ్ కు ప్రత్యేక సన్మానం చేయడం జరిగింది. న్యాయ సేవసాధికార సంస్థల ద్వారా వృద్దులు కోర్ట్ లో ఉచిత న్యాయ సహాయం పొందే వీలుంటుందని జిల్లా అధ్యక్షులు ఓ వెంకటయ్య తెలిపారు.

## పంటలో తెగుళ్ల పై రైతులకు అవగాహన



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్1): మండల వ్యవసాయ అధికారిణి కే. బుజ్జి బాయి ఆధ్వర్యంలో సానికవరం, మద్దల కట్ట రైతు సేవ కేంద్రం పరిధిలోగల రైతుల పొలాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి తో పాటుగా వెటర్నరీ సిబ్బంది, పట్టు పరిశ్రమ శాఖ వారు కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ సూచనలకు తగినట్లుగా తెగులు నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్లో తెగుళ్ల రావడం జరుగుతుందనీ వాటిల్లో ఎక్కువగా వేరు కుళ్ళు తెగులు, వడలు తెగులు ఆల్టర్నేరీ ఆకుమచ్చ తెగులు , పక్షి కన్ను తెగులు వంటివి ఎక్కువగా సోకుతాయని వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తింపు లక్షణాలు రైతులకు తెలియజేశారు. అంతర్వాహిక శిలింద్ర నాశిని గాని విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దొడ్డ భాస్కర్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ సానికవరం, మద్దలకట్ట వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, శిరీష,వెటర్నరీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



## గాంధీ జయంతి సందర్భంగా మద్యం,మాంసం విక్రయ దుకాణాలు స్వచ్ఛందంగా మూసి వేయాలి







### - సీఐ వెంకటేశ్వర్లు


అగ్ని న్యూస్, పొదిలి (అక్టోబర్ 1): పొదిలి సర్కిల్ పరిధిలో అక్రమంగా మద్యం వంటివి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ గాంధీ జయంతి ని గౌరవించాలని,గాంధీ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై వేమన తెలిపారు.మద్యం దుకాణాలు మూసివేసిన దగ్గర నుండి మారువేశాలలో వివిధ బృందాలు ఏర్పడి అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## బేస్తవారిపేట లో ఓం నమో నారాయణాయ




అగ్ని న్యూస్, కంభం (అక్టోబర్ 1): మండల కేంద్రము బెస్తవారపేట లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వర్యంలో తిరుమల లడ్డు అపవిత్రత ప్రాయశ్చిత్తం గా ఓం నమో నారాయణాయ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముంతల మధు సుధనరెడ్డి, తాడిసెట్టి ప్రసాద్,చెట్టిచర్ల గ్రామ అధ్యక్షుడు మాచర్ల విశ్వనాథ్ రెడ్డి మండల నాయకులు ,బండ్లమూడి బాలీశ్వరావు, ఆకుల రమేశ్,దగ్గుపాటి భూపాల్,సంకుల వెంకటేశ్వర్లు,నాగేంద్ర,బీజేపీ నాయకులు నాగమల్లి సుధాకర్,ఉదయగిరి మల్లిఖార్జున,సందు నారాయణ కార్యకర్తలు మరియు భజన బృందం పాల్గొన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)